



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com

T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931




ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 15 ఎడిటర్ : పాలగోని రాజేష్ గురువారం 06 -02-2025 పేజీలు : 8 వెల : 4-00





## న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే

అన్ని సర్వేల్లోనూ బిజెపికే మొగ్గు
ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు



## అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

- అక్రమంగా ఉంటున్నారన్న కారణంగా 205మంది రాక
- ట్రంప్ ఆదేశాలతో సైనిక విమానంలో తరలింపు



## ఆగాఖన్ మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం



## కులగణన జరగకుండా కుట్రల
# ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు

- కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి

**హైదరాబాద్,సూర్యటుడే న్యూస్**

కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం

మిగతా 2లో

## నేడు ఏపి కేబినేట్ భేటీ



బడ్జెట్ సమావేశాలు. పలు సమస్యలపై చర్చ

# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

## కోటి రూపాయాల నజరానా ప్రకటన





**అమరావతి,సూర్యటుడే న్యూస్**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి

మిగతా 2లో

## గాజాను స్వాధీనం చేసుకుంటామన్న ట్రంప్

- నెన్యాహుతో భేటీ అనంతరం సంచలన ప్రకటన
-ట్రంప్ ప్రకటనపై మండిపడ్డ ఇస్లామిక్ దేశాలు, హమాస్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో భేటీ అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు.



2లో


శ్రీను అన్నకు జన్మదిన శుభాకాంక్షలు



HAPPY BIRTHDAY to SRINU BHAI

కె. శ్రీనివాసులు
అధ్యక్షులు

ప్రియమిత్రులు, అందరివాడు, మానవతావాది
తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ కొప్పనమోని శ్రీనివాసులు గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు.
మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో
సుఖశాంతులతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ....
భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన సంబరాలు
మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తున్నాము.

TELANGANA MEDICAL & HEALTH GAZETTED OFFICERS' ASSOCIATION
(Affiliated to Telangana Gazetted Officer's Association Recognised by Govt. GO.Ms. No. 647 GAD(SW-1) Dt : 08/11/2010 & GO.Ms.No. 406 (SW-1) Dt : 31/07/2012)
Directorate of Medical & Health Services Campus, Koti, Sultan Bazar, Hyderabad. E-mail : tgomh.asso@gmail.com




## నేరస్థుల్లా సంకెళ్లు వేసి పంపడం అవమానం

- ఇది భారతదేశ ప్రతిష్టకు భంగకరం
- భారతీయులను వెనక్కి పంపించడంపై కాంగ్రెస్ విమర్శలు

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నవిషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది

## హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో
# వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి

:రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు.





“ సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ”

# కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు

(మొదటి పేజీ (తరువాయి)

రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా , 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది




రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5: న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది. కానీ చాణక్య స్టాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్టాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

అమరావతి,ఫిబ్రవరి5: ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతో పాటు పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వైరల్ ఫీవర్తో బాధపడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కేబినేట్ మీటింగ్కు హాజరు అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది.

# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు



హైదరాబాద్,ఫిబ్రవరి5 క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఆగాఖన్ మృతి పట్ల సీఎం రేవంత్రెడ్డి సంతాపం



హైదరాబాద్,ఫిబ్రవరి5:ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మ విభూషణ్ గ్రహీత ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ మృతి చెందిన విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రకటించింది. పోర్చుగల్లోని లిస్బన్లో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కాగా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్-హుస్సేనీ ఆగాఖాన్ మరణం మానవాళికి తీరని లోటని అన్నారు. గొప్ప సామాజిక వేత్త, మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని తెలిపారు. పేదరిక నిర్మూలన, వారసత్వ సంపద పరిరక్షణకు, వైద్య సేవలు, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని, హైదరాబాద్ కేంద్రంగా ఆగా ఖాన్ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయన జీవితాంతం మానవ జాతి గౌరవం పెంచే ఉన్నత విలువలను ఆచరించారని కొనియాడారు. వారి వారసులకు, కుటుంబసభ్యులకు, అనుచరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

విజయవాడ,ఫిబ్రవరి5: ఏపీలో అంతుచిక్కని వ్యాధితో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ పరిశ్రమ దిక్కుతోచని స్థితిలో పడింది. అంతుచిక్కని వైరస్ బారిన పడి నెలరోజుల్లోనే సుమారు 4 లక్షలకు పైగా కోళ్లు మరణించినట్లు తెలుస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో 450 వరకు పౌల్ట్రీలు ఉండగా, 15 రోజుల్లోనే లక్షల్లో కోళ్లు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ వల్ల సగటున కోడికి రూ.300 వరకు నష్టం వస్తోందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. కోళ్ల మరణాలకు కారణాలపై అధికారులు సైతం అంచనాకు రాలేకపోతున్నారు. శాంపిల్స్ను ల్యాబ్కు పంపామని, నివేదిక రావాల్సి ఉందని అంటున్నారు అధికారులు. అంతవరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అప్పటికప్పుడే కుప్పకూలి చనిపోతుండటంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్ల మరణాలు సాధారణమే అయినప్పటికీ ఈ రేంజ్ లో మరణాలు సంభవించటం పౌల్ట్రీ రైతులను కలవరపెడుతోంది.. అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్,ఫిబ్రవరి5 తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది.

విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మె?దట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

# అమృత్సర్లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 205 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17.. బుధవారం మధ్యాహ్నం పంజాబ్లోని అమృత్సర్ అంతర్జాతీయ ఎయిర్పోర్టులో దిగింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం.. కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. వీరంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. అయితే, వీరిని అదుపులోకి తీసుకునేందుకు స్వదేశంలో ఎలాంటి ఆదేశాలు లేవని సమాచారం. అవసరమైన తనిఖీల అనంతరం ఎయిర్పోర్టు నుంచి బయటకు పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు దిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్కు రానున్నాయని వివరించారు

# నేరస్థుల్లా సంకెళ్లు వేసి పంపడం అవమానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 అక్కడి భారతీయుల చేతికి సంకెళ్లు వేసి..వారిని నేరస్థులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవర్ ఖేడా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. 2013లో న్యూయార్క్లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి..అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తించినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని కలవడానికి అప్పటి యూపీఏ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు.

యూఎస్ ఎంబసీకి ఇచ్చిన అనేకప్రోత్సాహకాలను భారత్ ఉపసంహరించుకుందని పేర్కొన్నారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



హైదరాబాద్,ఫిబ్రవరి5

మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు.

రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మొయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# గాజాను స్వాధీనం చేసుకుంటామన్న ట్రంప్



వాషింగ్టన్,ఫిబ్రవరి5(ఇజ్రాయెల్, గాజా యుద్ధం నేపథ్యంలో తాజా పరిస్థితిపై నెతన్యాహూతో ట్రంప్ చర్చించారు. 'గాజాను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తాం. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తే.. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించవచ్చు, ఇళ్లు నిర్మించవచ్చు' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటన చరిత్రను మారుస్తుందని నెతన్యాహూ అభిప్రాయపడ్డారు. గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ప్రతిపాదనను ఆయా దేశాలు ఖండించాయి. అలా చేస్తే తమ ప్రాంతంలోని స్థిరత్వం దెబ్బతింటుందని ఈజిప్టు, జోర్డాన్, సౌదీఅరేబియా, యూఏఈ, ఖతార్, పాలస్తీనా అథారిటీ, అరబ్ లీగ్లు సంయుక్తంగా ప్రకటన చేశాయి. ఈక్రమంలోనే గాజాను స్వాధీనం చేసుకొని, అభివృద్ధి చేస్తామని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. గాజాను స్వాధీనం చేసుకుంటానంటూ ట్రంప్ ప్రకటించడాన్ని హమాస్ ఖండించింది.

సూర్య తెలుగు దిన పత్రిక
గురువారం 06 ఫిబ్రవరి 2025

## మాజీ సర్పంచుల అక్రమ అరెస్ట్



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 5
సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం నాడు చలో సెక్రటరేట్ కార్యక్రమ పిలుపులో భాగంగా రాష్ట్రమాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి, తులే కలాన్ మాజీ సర్పంచ్ చిలకల యాదగిరి ని ముందస్తుగా అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.

ఈ సందర్భంగా మాట్లాడిన తులేకాలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి మాట్లాడుతూ పదవీకాలం ముగిసి 13 నెలలు గడుస్తున్నా మాకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదని, గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బులు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. సర్పంచులు అప్పులు తెచ్చి ఆస్తులు అమ్మి భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టామన్నారు.ద

ప్రజాపాలనంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లిస్తారు సర్పంచ్ లకు చెల్లించరా అని నిలదీశారు. మాజీ సర్పంచులకు వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యపై సీఎం, మంత్రులు, అధికారులకు అనేక సందర్భాల్లో వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని ఇక తమకు చావే శరణ్యం అంటూ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పేదలకు కొండంత అండ

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.**



ఇబ్రహీంపట్నం, సూర్య న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 5, కాంగ్రెస్ పార్టీ పేదలకు కొండంత అండగా ఉంటదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగా౼ ఒడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదకు అన్యాయం జరగకుండా చూస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవం తీసుకొస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు పట్నం బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి ఆర్క సురేష్, బలరాం,శంకర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షణీయం

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు**
**-కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 05):. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరి కుప్పల సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఏఐసిసి అగ్ర నేత లోక్ సభ ప్రత్యక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి కుల గణన సర్వే కార్యక్రమా నిర్వహించి , 42% రిజర్వేషన్ అసెంబ్లీలో ప్రకటించడం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ఆయన తెలిపారు. విద్య ఉపాధి రాజకీయ విధానములో చేపట్టడం శుభ పరిణామమని ఆయన చెప్పారు. అలాగే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# మాజీ సర్పంచులకు నిధులు విడుదల చేయకపోతే స్థానిక ఎన్నికల్లో అడ్డుకుంటాం

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరిక..!**



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఫిబ్రవరి 5):
గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఎన్నో అప్పులు చేసి ప్రగతి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు వారిని అక్రమ పద్ధతుల్లో అరెస్టులు చేయడం, గృహనిర్బంధాలు విధించడం సమంజసం కాదని ఇలాగే అధికారం ప్రదర్శిస్తే స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్లో తిరగడం కూడా కష్టంగా మారుతుందని మాజీ సర్పంచులు ఎమ్మెల్యేను అడ్డుకుంటారని గ్రామాల్లో తిరగనివ్వరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచులు తమ కుటుంబ సభ్యుల నగలను కుదువబెట్టి అప్పులు చేసి గ్రామాల్లో ఎన్నో ప్రగతి పనులు చేపట్టారని గత ప్రభుత్వం వాటిని చెల్లించకపోగా ప్రస్తుత ప్రభుత్వం కూడా వారి విధానాలనే అవలంబిస్తుందని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు.
తమకు న్యాయం చేయాలని మాజీ సర్పంచులు ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధపడుతుంటే వారిని అక్రమంగా అరెస్టులు చేయడం గృహనిర్బంధాలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మాజీ సర్పంచులను గ్రామాల్లో నిర్బంధిస్తే రేపు జరిగే స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎలా తిరుగుతారని హెచ్చరించారు. గ్రామ నాయకులను మాజీ ప్రజాప్రతినిధులను అవమానిస్తుంటే పోలీసుల ద్వారా వారిని అణచివేస్తుంటే ప్రజలు ఊరుకోరని వారికి భారతీయ జనతా పార్టీ కూడా అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవయవాలేవీ పనిచేయడం లేదని ఒక నోరు తప్ప పరిస్థితి చచ్చుబడి పోయిందని అన్నారు. లక్షల కోట్ల రూపాయలను బడ్జెట్లో అన్ని వర్గాలకు సమచిత న్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీ కడుపు మండి కేంద్రంపై దుష్ప్రచారం చేస్తోందని దీనిని భారతీయ జనతా పార్టీ శ్రేణులు తిప్పికొడతారని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో 13 హామీలు ఇచ్చి 420 వాగ్దానాలను నెరవేర్చని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బిజెపి బుద్ధి చెబుతుందని అన్నారు.

ఈ మీడియా సమావేశంలో పసుల నరసింహ యాదవ్, కుమ్మరి మహేష్, నరేందర్ రెడ్డి, కల్వకోలు తిరుపతి,మోహన్ సింగ్ నాయక్, ఇసునాతి బాల్ రెడ్డి,,శ్రీనివాస్, అశోక్ గౌడ్, ఐలన్న, రాజు నాయక్, జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చిత్రా యాదయ్య, శేఖర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నరేందర్, మహేష్, చందు, పాండు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్**
**-ఫిబ్రవరి 9న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం**
**-మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజర్**




యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 05):. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని అన్నారు. ఫిబ్రవరి 9న సాయి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష , పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, ఓరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, లిక్కి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ హాబీబ్ ద్దు న్, కాజు మహమ్మద్, మండల గోపాల్, బొల్లంపల్లి వెంకటేష్, సాయికుమార్, శంకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల దైవం అభినవ అంబేద్కర్

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు ఇర్గి శంకర్**



చండూర్ ఫిబ్రవరి 5 (సూర్య టుడే):
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు ఇర్గి శంకర్ మాట్లాడుతూ... సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ శాసన సభలో వర్గీకరణకు మంత్రి మండలి ఆమోదం తెలపడం నిజంగా బుధవారం రోజు చరిత్రలో నిలిచిపోతుంది. సంకల్పం , ధైర్యం, సాధన, చిత్తశుద్ధి, దూరదృష్టితో బడుగు బలహీన వర్గాల మేలుకై ఏస్సి వర్గీకరణకు బాటలు వేసిన మన మాదిగలకు పెద్దదిక్కుగా నిలబడ్డా మాదిగల పెద్దన్న ముద్దుబిడ్డ "రేవంత్ రెడ్డి " కి బడుగు బలహీన వర్గాల ప్రజల తరపున ప్రత్యేకంగా మాదిగ జాతి తరపున ధన్యవాదములు తెలుపుతున్నము.

## వినూత్నంగా బోధన చేస్తూ విద్యార్థులను ఆకట్టుకుంటున్న వై. సునీత, యం పి పిఎస్ దుబ్బకాల్వ మునుగోడు

చండూర్ ఫిబ్రవరి 5 (సూర్య టుడే):
గత 6 సంవత్సరాలుగ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని వై.సునిత విద్యార్థులకు పాఠ్యాంశాలను వినూత్నంగా బోధిస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. పరిసరాల విజ్ఞానం బోధించేటప్పుడు విద్యార్థుల క్షేత్ర పర్యటన, రోల్ ప్లే, కృత్యాల ద్వారా బోధన తదితర పద్ధతుల ద్వారా బోధన చేస్తూ విద్యార్థులను ఆకట్టుకుంటున్నారు. బోధనతో పాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించడం, విజ్ఞాన విహారయాత్రలకు తీసుకెళ్లడం, జాతీయ ప్రాముఖ్యత దినాలను ఘనంగా నిర్వహించడం, పాఠశాలలో బతుకమ్మ, సంక్రాంతి ముగ్గులు, హోలీ లాంటి పండుగలను నిర్వహించి మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరచడం చేస్తున్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నించడం జరుతున్నది. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయి. సునీత మేడం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి: సిఐటియు

## సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ




చండూర్ ఫిబ్రవరి 5 (సూర్య టుడే): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. బుధవారం రోజు చండూరు మండల కేంద్రంలో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ నిరసనగా సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ ఆదానీ , అంబానీలకు మేలు చేసే విధంగా ఉందని, ఆర్ఎస్ఎస్, కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను, బడ్జెట్ ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి మోడీ ప్రభుత్వం దిగజారిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్లోవిద్య, వైద్యంపై బడ్జెట్లో కేటాయింపులు జరగలేదని, అత్యధికంగా పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందని వారు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్య పక్షాల రాష్ట్రాలకు బడ్జెట్లో కేటాయింపులు తప్ప మిగతా రాష్ట్రాలకు కేటాయించలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నదని, ఇంకా అదనంగా పెంచలేదని సంవత్సరానికి 200 పనిదినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపైన కనీస మద్దతు ధర పైన రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పోరాటం చేస్తున్న రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వంబీవిఫలమైంద న్నారు.ఒక దేశ ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్ర అని అర్థమైతుందన్నారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగు ఐదు గంటల సమయం పడుతుందని అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలి తెలుగు ప్రజలు కొట్లాడుతున్న ఆ ఊసే బడ్జెట్లో ఎత్తలేదని, మరి బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర మంత్రినిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకారిల్లె బడ్జెట్ లా ఉందని, విద్య వైద్యాన్ని విస్మరించారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం నాయకులు ఈరటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బల్లెం స్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, బిపంగి నాగరాజు, రమేష్, అలివేలు, చంద్రమ్మ, కలమ్మ, ముత్తమ్మ, పెద్ద వెంకన్న, దానయ్య, కృష్ణయ్య, జంగమ్మ, బక్కమ్మ, లక్ష్మమ్మ, రేణుక,రజిత,ఎల్లమ్మ, యాదయ్య, రామచంద్రం, నరసింహ, రాము, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నగేష్, నరేష్, సుమన్, శేఖర్, నరసింహ, జానీ, బిక్షం, చిరంజీవి, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీను, అంజి, రమేష్, కుమార్, సురేష్, దితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీలో అక్రమ లేఅవుట్లు – కట్ట బిక్షం

**- చండూరు మున్సిపాలిటీ నడిబొడ్డున వెంచర్ నియమాలకు పాతర - కట్ట బిక్షం**

**-సర్వే నెంబరు 93 లో అక్రమ వెంచర్ పై స్పందించిన చండూరు ఆర్డీవో**



చండూర్ ఫిబ్రవరి 5 (సూర్య టుడే): చండూరు మున్సిపాలిటీలో అక్రమార్జనే ధ్యేయంగా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అధికారుల కనుసన్నల్లో అక్రమ వెంచర్లు విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకుని ప్లాట్లు విక్రయిస్తున్నారు అక్రమార్కులు. అందులో భాగంగా చండూరు మున్సిపాలిటీలోని నడిబొడ్డులో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి భూమి సర్వేనెంబర్ 93 లో అట్టి భూమిని అటు వ్యవసాయ భూమిగా కాకుండా ఇటు నివాసయోగ్య భూమిగా లెక్కలోకి రానివ్వకుండా, గుట్టు చప్పుడుగాకుండా ప్లాట్లు, కమర్షియల్ షెటర్ లు చేసి అమ్మకాలు జరుపుతున్నారు. ఈ విషయంపై విచారణ జరిపి తగు చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక చండూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి వీ శ్రీదేవి కి రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన చండూరు మున్సిపల్ ఆర్డిఓ పూర్తి నివేదిక వేగవంతంగా ఇవ్వాలని చండూరు మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## అర్హులైన పత్రిక విలేకరులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

**కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతి పత్రం**



కొండమల్లేపల్లి, సూర్య న్యూస్ టూడే ఫిబ్రవరి 5

కొండమల్లేపల్లి మండల పరిధిలో పనిచేసే అర్హులైన పత్రిక విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని దేవరకొండ ఆర్డిఓ రమణా రెడ్డికి కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము మాట్లాడుతూ మండల పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికలలో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న విలేకరులను గుర్తించి సహకరించాల్సిందిగా కోరారు. మండలంలో పనిచేసే పత్రిక విలేకరులందరికీ ఒకేసారి ఇవ్వాలన్నారు. పరిశీలించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సహకరిస్తామని ఆర్డిఓ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, బూతరాజు ఆంజనేయులు, కుంభం గిరి ,తోటపల్లి శ్రీనివాస్, దండు రవికుమార్, ఎండి ఖదీర్, దోటి గణేష్, ఐతపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులలో యువతకు తీవ్ర నిరాశ కలిగించిందని

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ ఆరోపించారు**




చండూర్ ఫిబ్రవరి 5 (సూర్య టుడే): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడ కనిపించలేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డివైఎఫ్ఐ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో యువత ఉపాధి అనే అంశంపై ఎలాంటి బడ్జెట్ ప్రతిపాదన లేకపోవడం విడ్డూరమని మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా పేరుకే తప్ప వాటిని అభివృద్ధి చేయడంలో వాటికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బడ్జెట్లో యువత ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తూ యువత పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ యువతను అభివృద్ధి పథంలో ముందుకు నడపకుండా వెనుకకు నెట్టే ప్రయత్నం కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని వారు అన్నారు. వీరితోపాటు డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్, గుడ్దేటి సుజిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు బోయ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అతిగామద్యం సేవించి పామాయిల్ తోటలో వ్యక్తి మృతి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 5అతిగా మద్యం సేవించి ఓ తోటలో వ్యక్తి మరణించిన సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే....బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో, చింతపల్లి గ్రామ శివారులో గల గోదాసు చక్రపాణి పామ్ఆయిల్ తోటలో ఒడిస్సా రాష్ట్రం, మల్కాన్ గిరి జిల్లా, కిందగూడ గ్రామానికి చెందిన మహేష్ చౌడి తండ్రి ధనుర్జాయ్, 36 ఇతనికి భార్య ఆరు సంవత్సరాల కుమార్తె ఉన్నారు. పామాయిల్ తోటలో కూలీగా పని చేస్తున్న మహేష్ చౌడి మద్యానికి అలవాటు పడి, గత రెండు రోజుల నుండి అధిక మోతాదులో మద్యం సేవించడం వలన వాంతులు చేసుకొని చనిపోయినట్లు , అతని భార్య ఐతు చౌడి తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపారు.

## రథ సప్తమి సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో భావన ఋషి భద్రవతి స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది



నాంపల్లి ఫిబ్రవరి 5 సూర్య టుడే

అన్నప్రసాద దాత కోట రఘునందన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవాలయ కమిటీ ఛైర్మెన్ కోట రఘునందన్ పూతలకు అన్నతనం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోలి కృష్ణ ,గుర్రం శ్రీరాములు,వెంకటేశ్వర్లు,గణేష్ సంగెం పరంధాములు,గణేష్ , లక్ష్మన్,మల్లేష్,కర్నాటి పాపయ్య,విజయ్,మధు, పిల్లలమర్రి రంగయ్య,చిలివేరు శ్రీను,పున్న కోటయ్య, తది తరులు పాల్గొన్నారు.

## ఈనెల 8 న శాస్త్ర గార్డెన్లో బిఆర్ ఎస్ సమావేశం

**●పార్టీ శ్రేణులు భారీగా హాజరు కావాలి.**

**●ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు.**



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 5

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాడు గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల కాంగ్రెస్ గా మన తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధుగాని రైతు బీమా గాని ఏ సంక్షేమ పథకాన్ని సరిగ్గా అమలు చేయకుండా అబద్ధాలు చెప్పుకుంటూ పోతున్న వైఖరిని ఖండిస్తూ గ్రామ గ్రామాన చర్చించడం జరిగింది. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 8 -2 -2025 రోజున ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు రుహాజరు కాగలరని ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ పి.కృపేష్, మండల ఉపాధ్యక్షులు డి. నరసింహ్మా, కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల్ యూత్ ప్రెసిడెంట్ నిమ్మల ప్రసాద్ గౌడ్, కె. ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రేమ్ , నెరపల్లి గ్రామం నుంచి గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, దానయ్య, అంజయ్య, బాలు గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, రవీందర్, గిరి, శ్రీకాంత్ రెడ్డి, రాజు, నెల్లూరు జంగయ్య, మహేందర్, శేఖర్ రెడ్డి, అశోక్ గౌడ్, కృష్ణ, ఐలయ్య, చందు ధనరాజ్, నాగరాజు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.